

## రాత్రి వేళలో
# జోరుగా మట్టి దందా




# ప్రజాజ్యోతి
## ఖమ్మం
సోమవారం 18-3-2024 పేజీలు : 6


### అధికారులు చర్యలు శూన్యం

**బోనకల్, మార్చి 17 :** మండల కేంద్రంలో రాత్రిపూట జోరుగా మట్టి దందా కొనసాగుతుంది.రాత్రి అవ్వడంతో అధికారులు ఎవరూ లేని పక్షంలో వారి దందా అడ్డు అదుపు లేకుండా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.రాత్రి అయితే ఎవరు చూడరంటూ కాపలాలు కాస్తూ మట్టినీ ట్రాక్టర్ల ద్వారా మితిమీరిన వేగంతో తరలిస్తున్నారు. అధికారుల కళ్ళుగప్పి కొనసాగుతున్న ఈ మట్టి దందాను ఆపే వారే లేరా అంటూ బోనకల్ సెంటర్లో పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.జనావాసాలు తిరిగే మధ్య మట్టి ట్రాక్టర్లు అతివేగంతో తిరుగుతుంటే ఏమైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరు వహిస్తారు అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. అధికారుల అనుమతి లేకుండా సాగుతున్న ఈ మట్టి దందాను అరికట్టే నాధుడే లేడంటూ విమర్శలు జోరుగా నడుస్తున్నాయి. తక్షణమే ఈ మట్టి దందాపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



## లోక్ సభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు
# ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి
### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




ఖమ్మం ప్రతినిధి మార్చి 17 ప్రజా జ్యోతి భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ కోరారు. ఆదివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఓటరు జాబితా ప్రకారం 15 మార్చి నాటికి 16 లక్షల 23 వేల 814 మంది ఓటర్లు, 886 మంది సర్వీస్ ఓటర్లు, 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ఇందులో 10318 మంది 85 సంవత్సరాల వయస్సుకు పైబడిన వారు, 30389 మంది దివ్యా%శ%గులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో కావాల్సిన వారికి ఫారం-12డి ద్వారా హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1083 లోకేషన్లలో, 1896 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్స్ బృందాలను, ఎం.సి.ఎం.సి. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ
# కార్పొరేషన్ చైర్మన్‌గా రాయల
### అమాత్యులను కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాయల నాగేశ్వరరావు



ఖమ్మం మార్చి 17 ప్రజాజ్యోతి
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం రాయల నాగేశ్వరరావును నియమించింది ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు అఖిల బారత కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వానికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి , వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి , రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా తనను నియమించడంతో హైదరాబాద్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు తుమ్మల నాగేశ్వరరావని, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, తనకు పదవి వచ్చేందుకు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు..తన నియామకంపట్ల ఫోన్ ద్వారా సోషల్ మీడియా ద్వారా వివిదమాధ్యమాలలో శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు మీడియా మిత్రులకీ పేరు పేరునా హృదయపూర్వక దన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భావనఝురి పుస్తకావిష్కరణ



**ఖమ్మం కల్చరల్ మార్చి 17 ప్రజాజ్యోతి**
ఉపాధ్యాయులు, కవి, రచయిత పొత్తూరి సీతారామరావు రచించిన భావనా ఝురి పుస్తకావిష్కరణ ఖమ్మం గాంధీ చౌక్ లోని సూర్యా ప్లాజా లో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య అవిష్కరించారు.తొలి ప్రతిని సీతారామారావు మాతృమూర్తి కి అందించారు. డాక్టర్ కొల్లు వెంకటేశ్వర రావు అధ్యక్షత న జరిగిన ఈ సభలో తులసి రామానుజాచార్యులు పుస్తకాన్ని పరిచయం చేశారు. తండ్రి పొత్తూరి సుబ్బారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సీతారామారావు తన పుస్తకంలో కష్ట జీవుల గురించి కవిత్వీకరించారని అన్నారు. మొత్తం 33 కవితలు సమకాలీన సమస్యలపై రాసినట్లుగా ఉన్నాయన్నారు. అన్నీ సమాజానికి ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య, జీవన్, ఎస్వీ ఆర్ పురుషోత్తమ రావు మాట్లాడారు. షఫీ సయ్యద్ వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీతారామారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోండ్రు బ్రహ్మం, సుజాత, సుచరిత, కృష్ణ నాగేశ్వరరావు, శ్యామ్, నామా పురుషోత్తం, లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా 2024 డైరీ ఆవిష్కరణ

**ఖమ్మం మార్చి 17 ప్రజాజ్యోతి**
ఈ రోజు తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డైరీ- 2024 ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ యూనియన్ ఆఫీస్ నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి మరియు డివిజనల్ అకౌంట్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు %జీ%.పుష్పరాజ్ %ు%.రామకృష్ణ రాష్ట్ర బాధ్యులు వేల్పుల శ్రీనివాస్ వి నవీన్. వై సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ సంఘాలు విధివిధానాలు సభ్యుల కర్తవ్యాలు సంఘం ఆవశ్యకత తెలియజేస్తూ మనమందరం సంఘటితముగా ఉండాలి అని అప్పుడే మనము ఏదైనా సాధించగలుతమాని తెలియజేసినారు.. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు నీ ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో %ు+ూ%'%ూ% అసోసియేట్




ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, ట్రెజరర్ శేష ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మిశెట్టి శ్రీనివాస్ అదేవిధంగా నాగులపాటి శంకర్ వై సురేందర్ రెడ్డి నవీన్ కుమార్ నవీన్ కుమార్ మౌనిక భవాని దేవి రాధాకృష్ణ శంకరాచార్యులు నాగరాజు పుల్లారావు విజయ్ కుమారి విజయలక్ష్మి ప్రమీల ఎం సతీష్ జాన్ పాటిల్ జాన్ పాటిల్ జయ ప్రకాష్ యశోద తదితర గజిటెడ్ అధికారులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రభుత్వానికి దన్నుగా నిలిచిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**- బకాయిపడ్డ డిఏ విడుదల చేయాలి- ఫిట్మెంట్ పెంచాలి - ఏఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్**



**ఖమ్మం మార్చి 17 ప్రజా జ్యోతి.**
ఖమ్మం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు దన్నుగా నిలిచారని మూడు నెలల్లో 22 కోట్ల మందిని గమ్య స్థానాలకు చేర్చారని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు విఎస్ బోస్ తెలిపారు. ప్రభుత్వానికి దన్నుగా నిలిచిన కార్మికుల పట్ల ఫిట్మెంట్, హెచ్ఎస్ఏ బకాయిపడ్డ డిఏ చెల్లింపులలో వివక్ష తగదని ఆయన అన్నారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలలో భాగంగా రెండవ రోజు ఆదివారం ఎస్. బాబు అధ్యక్షతన జరిగిన మహాసభలో బోస్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అపాయింట్మెంట్ డేట్ ఫిక్స్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు కేవలం 21 శాతం ఫిట్మెంట్ ఇవ్వడం -శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు ఫిట్మెంట్ ఇవ్వాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన తర్వాత కార్మికులకు పని భారం విపరీతంగా పెరిగిందని సిబ్బంది. బస్సుల సంఖ్యను పెంచకుండానే ప్రయాణికుల సంఖ్య రెండు రేట్లు పెరిగిందని ఇది కార్మికుల -పట్ల శాపంగా మారి విధి నిర్వహణ ప్రాణ సంకటంగా మారిందన్నారు. ఓవర్ లోడ్తో పాటు సమయపాలన -లోపించిందని ఏ బస్సు ఎప్పుడు గమ్య స్థానం చేరుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ రంగంలోనైనా పోరాడేది కార్మికులకు అండగా నిలిచేది ఏఐటియుసి అనుబంధ సంఘాలేనని సింగరేణి, ఆర్టీసీ, బ్యాంకింగ్, బిఎస్ఎన్ఎల్ సహా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏఐటియుసి పోరాటాలు చారిత్రాత్మకమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికు -వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కార్మిక చట్టాలను సవరించిందని ఆయన తెలిపారు. కార్మిక పోరాటాలకు తలొగ్గి చట్ట అమలును తాత్కాలికంగా వాయిదా వేసింది కానీ లేకపోతే భారతీయ న్యాయ సంహిత చట్టం డ్రైవర్ల -పాలిట శాపంగా మారేదని, భవిష్యత్తులో ఏ డ్రైవర్ కూడా తన వృత్తిని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడేదన్నారు. -అధికారం కోల్పోయాక బిఆర్ఎస్కు కార్మికులు, కార్మిక చట్టాలు గుర్తుకు వస్తున్నాయని అంతకు ముందు కార్మిక సంఘాలంటేనే మండిపడ్డ నేతలకు ఇప్పుడు గుర్తుకు రావడం శోచనీయమన్నారు. మహాసభలలో 21 తీర్మానాలపై ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. తీర్మానాల అమలుకు సంబంధించి తొలుత ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని పరిష్కారం కాని పక్షంలో ఆందోళన బాట పట్టాలని తీర్మానించారు. రెండవ రోజు మహాసభలలో యూనియన్ సీనియర్ నాయకులు కె. పద్మాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ఏఐటియుసి నాయకులు -నర్సింహాం, యూనియన్, ఏఐటియుసి నాయకులు ఈదురు వెంకన్న, పాటి అప్పారావు, తోట రామాంజనేయులు, -జే. రాఘవులు, జిడి ప్రసాద్, తిమ్మినేని రామారావు, కె. భాస్కర్, పిల్లి రమేష్, వెంకటరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో చేనేత కార్మికుడు బలవన్మరణం



**తిరుమలాయపాలెం, మార్చి 17, ప్రజాజ్యోతి**
:అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి తెట్టెలపాడు గ్రామానికి చెందిన పెంటి వెంకన్న 47 సంవత్సరాలు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో ఉంటూ పవర్లూమ్ మగ్గాలు నడిపి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఇటీవల తెట్టెలపాడు సొంత గ్రామానికి వచ్చి తన సొంతంగా పవర్లూమ్ మర మగ్గాలను ఏర్పాటు చేసుకున్నారు వీటివల్ల నష్టం రావడంతో పాటు మగ్గాల ఏర్పాటు ఇంటి అవసరాల నిమిత్తం చేసిన అప్పులు పెరగడంతో వాటిని ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి తన ఇంటి సమీపంలో ఓ చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు కుటుంబీకుల సమాచారంతో మృతదేహాన్ని ఖమ్మం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

# ఖమ్మం పార్లమెంటు టికెట్ను ఎం.డి జావిద్ కి కేటాయించాలి

**ఖమ్మం కాంగ్రెస్ కార్యకర్తల డిమాండ్**



**ఖమ్మం మార్చి 17 ప్రజా జ్యోతి**
30 సంవత్సరాల నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన జావేద్ గారు గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉన్నప్పటికీ అధిష్టానం నిర్ణయం మేరకు తన సీటుని త్యాగం చేసి ఉన్నారు. దాని తదనంతర పరిణామాల్లో ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం ఉన్న కానీ మరొకసారి అధిష్టానం నిర్ణయం మేరకు ఆగిపోయారు. ఇప్పుడు కార్పొరేషన్ చైర్మన్ అవ్వడానికి అన్ని విధాలుగా జావేద్ గారు అర్హుడు అయినప్పటికీ మళ్లీ పార్టీ నుంచి అధిష్టానం నుంచి మొండి చేయి ఎదురైంది. కనీసం ఇప్పటికైనా సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఖమ్మం ఎంపీ టికెట్ ని జావేద్ గారి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అలా జరగని పక్షంలో భవిష్యత్తులో జరగబోయే పరిణామాల్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.

# తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ గా తమ్మారపు బ్రహ్మయ్య

**బోనకల్, మార్చి 17, ప్రజా జ్యోతి:**



తెలంగాణ రజక సంఘం రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ గా మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికీ చెందిన తమ్మారపు బ్రహ్మయ్య ని నియమిస్తూ రజక సంఘం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నూతనంగా వైస్ చైర్మన్ గా నియమితులైన బ్రహ్మయ్య రాష్ట్ర బాడీ నియమ నిబంధనలు,ఆదేశాలకు అనుగుణంగా రజకుల అభివృద్ధికి పని చేయాలనీ సంఘం నాయకులు కోరారు. నూతనంగా రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన బ్రహ్మయ్య నియామక పత్రం అందుకున్న అనంతరం మాట్లాడుతు గత ప్రభుత్వం రజకుల నమ్మించి మోసం చేశారని,కానీ నేడు కాంగ్రెస్స్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీలతో పాటు ఇతర కులాలకు న్యాయం చేశారని అన్నారు.రజకుల అభివృద్ధికి తన వంతూ అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

# కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన కాపా సుధాకర్



**తల్లాడ, మార్చి 16 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. సత్యమార్గం సర్వీసెస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కేంద్రాన్ని ఎంపీటీసీ చల్లా తిరుమలదేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేము రజిత, ఇమాంబి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కటికి కిరణ్ కుమార్, మండల నాయకులు చల్లా నాగులు, కాపా మహేష్, జమాల్ శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.

# నాయుడు సత్యనారాయణ పదవి రావడం సంతోషకరం

**అభినందనలు తెలిపిన నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు**





**తల్లాడ, మార్చి 17 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మంజిల్లా వైరాకు చెందిన నాయుడు సత్యనారాయణకి హ్యాండీక్యాఫ్ట్ చైర్మన్ గా నియమించడం పట్ల తన మిత్రుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తల్లాడ ఆర్యవైశ్య సంఘం నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం తల్లాడలో భాస్కర్ రావు మాట్లాడుతూ తాను, నాయుడు సత్యనారాయణ ఇద్దరు మంచి మిత్రులమని, కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుళ్ళ పనిచేశామని గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా 50 ఏళ్ల నుండి పార్టీలోనే ఉంటూ సేవలందించినట్లు తెలిపారు. వీటన్నిటినీ గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం నాయుడు సత్యనారాయణకి హ్యాండీక్రాఫ్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఇవ్వటం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు ఇతర మంత్రులకి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర సరిహద్దులలో వాహనాల తనిఖీ

**ఎరుపాలెం, మార్చి17, ప్రజాజ్యోతి :**



ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారం రాష్ట్ర సరిహద్దులలో చెక్ పోస్ట్ ప్రాంతాలలో ఖచ్చితమైన ఆధారాలు లేకుండా అమౌంట్ తీసుకెళ్లకూడదని ఆర్డిఓ గణేష్ తెలియజేశారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టు లో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సరైన పత్రాలు లేకుండా పెద్ద అమౌంట్ తీసుకెళ్లకూడదని, వివాహ శుభకార్యాలకు అవసరమైతే సంబంధించిన ఆధారాలు చూపించి సహకరించాలని తెలియజేశారు. ఈ తనిఖీలో తహశీల్దార్ ఉషా శారద, ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి మార్చి 17 ప్రజా జ్యోతి
చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్, ఆదివారం పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి ఇల్లందు రోడ్, ఎన్ఎస్పి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ



సందర్భంగా ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు : కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మార్చి 17 ప్రజాజ్యోతి :** లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## కారోబార్ బిల్ కలెక్టర్ ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు డిమాండ్



**ముదిగొండ మార్చి 17 (ప్రజా జ్యోతి)**
గ్రామపంచాయతీలలో పని చేస్తున్న కారోబార్ బిల్ కలెక్టర్ లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి చెన్నారావు ప్రభుత్వం డిమాండ్ చేశారు.మండలపరిధిలో చిరుమర్రి రైతు వేదికలో గ్రామపంచాయతీ కారోబార్,బిల్ కలెక్టర్ ల సమావేశం ఆదివారం జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవో నెంబర్ 51 ను తొలగించి,జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం కారోబార్,బిల్ కలెక్టర్ ల నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక**
ముదిగొండ మండల కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం మండల నూతన అధ్యక్షులుగా పల్లపాటి శ్రీకాంత్(చిరుమర్రి),ప్రధాన కార్యదర్శిగా బంక నాగరాజు (వెంకటాపురం) ఉపాధ్యక్షులుగా నెల్లూరి ప్రదీప్ కుమార్ (అమ్మపేట), కోశాధికారిగా జిల్లా నాగరాజు (ముత్తారం),గౌరవ అధ్యక్షులుగా జాల రామయ్య(కమలాపురం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా కారోబార్,బిల్ కలెక్టర్ ల సంఘం మండల అధ్యక్షుకార్యదర్శి ఎన్నికైన పల్లపాటి శ్రీకాంత్,బంక నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పని చేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని,బిల్ కలెక్టర్ లను,పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**బోనకల్,మార్చి 17,ప్రజా జ్యోతి:**
రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పోలీసుల పర్యవేక్షణలో బోనకల్ పోలీసులు ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు.సరైన ఆధారాలు లేకుండా డబ్బు, మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తుగా చెక్క పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై మధు బాబు తెలిపారు.మండల పరిధిలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ జి మధుసూదన్ నాయక్,తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్ తో కలిసి సందర్శించారు.ఎన్నికల దృష్ట్యా 24గంటలు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు.ఏదైనా సమస్య ఉంటే ఉన్నత అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది తదితరున్నారు.

# వాటర్ ప్యూరిఫయర్ కంపెనీకి రెండు లక్షల పదివేల నష్ట పరిహారం

**- జిల్లా వినియోగదారుల ఫోరం ఆదేశం - బాధితుని పక్షాన వాదించిన న్యాయవాది చార్లెస్ వినయ్**

**ఖమ్మం లీగల్ మార్చి 17 ప్రజాజ్యోతి.**
అన్నపురెడ్డి పల్లికి చెందిన ఉమామహేశ్వర్ రావు తన గృహావసరాలకోసం వాటర్ ప్యూరిఫయర్ అల్కలైన్ యూనిట్‌ను కొనుగోలు చేశారు. ఆ మిషన్ కొనుగోలు చేసిన నెలరోజులకే పని చేయడంలో ఇబ్బంది పెడుతుంది. ఈ విషయం పై కంపెనీకి ఫిర్యాదు చేశారు. కంపెనీ ఏజంట్ వచ్చి అక్కడి నీటి పీహెచ్ శాతాన్ని పరిశీలించి ఇక్కడి నీటి పీహెచ్ 5 కంటే తక్కువ ఉందని, ఇలాంటి నీటిని సదరు కంపెనీ శుద్ధి చేసే అవకాశం లేదని, అదనంగా మరో ఫిల్టర్ బిగిస్తే పని చేస్తుందని సలహా ఇచ్చారు. దీంతో ఫిర్యాది మిషన్‌కు అదనంగా మరో ఫిల్టర్‌ను బిగించారు. అది కూడా 15 రోజుల కంటే ఎక్కువ పని చేయలేదు. దీంతో తనకు పని చేయని ఆల్కలైన్ మిషన్ అంటగట్టారని, దాని మొత్తం సొమ్ము చెల్లించి తిరిగి తీసుకెళ్లాలని కంపెనీ డిస్ట్రిబ్యూటర్‌లకు ఫిర్యాది పలుమార్లు విజ్ఞప్తి చేశారు. కానీ కంపెనీ అతని అభ్యర్ధనను పెడచెవిన పెట్టింది. దీంతో ఫిర్యాది ఉమా మహేశ్వర్ రావు తన న్యాయవాది చార్లెస్ వినయ్ ద్వారా జిల్లా కన్సూమర్ రెడ్రెసల్ ఫోరంలో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న కమిషన్ బాధితుడికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. మిషన్ కొనుగోలు చేసిన పత్రాలు, గ్యారెంటీ కార్డులను పరిశీలించిన కమిషన్ తమ ఆదేశాలు జారీ చేసింది. మిషన్ కొనుగోలు చేసిన లక్షా తొంబ్కెవేలు తిరిగి ఫిర్యాదికి చెల్లించి మిషన్ వెనక్కు తీసుకెళ్లాలని, అదే విధంగా అతనికి అయిన ఖర్చులకు పది వేలు చెల్లించాలని, మరియు సర్వీస్ సరిగా చేయకుండా ఫిర్యాది దారుణ్ణి ఇబ్బంది పెట్టినందుకు మరో పదివేలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కన్సూమర్ రెడ్రెసల్ కమిషన్ ఆదేశాలతో ఫిర్యాది సంతోషం వ్యక్తం చేశారు. ఫిర్యాదు తరపు న్యాయవాది గా చార్లెస్ వినయ్ వ్యవహరించారు.

# వారసత్వ భూమిని అక్రమంగా విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- విలేకరుల సమావేశంలో బాధితుడు సిద్ధి శ్రీనివాసరావు**




**ఖమ్మం మార్చి 17 ప్రజాజ్యోతి**
తాతతండ్రుల నాటి నుండి వారసత్వంగా వస్తూ హద్దులు ఏర్పరచుకున్నటువంటి 07-28 ఎకరాల పట్టాభూమి పాస్ బుక్ లోకి ఎక్కింది. ఇంకా హద్దులు కలిగి స్వాధీనంలో ఉన్న 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎంటర్ కాలేదని, తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ చేయించి ఇతరులకు విక్రయించిన మొరిమేకల వెంకటనారాయణపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, 14వ డివిజన్ కు చెందిన సిద్ధి శ్రీనివాసరావు అధికారులను వేడుకున్నాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్ధి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం గ్రామం, ధంసలాపురం పరిధిలోని మా తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్నటువంటి సర్వే నెంబర్ 230లో ఎ. 07-28 కుంటల పట్టాభూమి ఉన్నది. సరిహద్దులు కలిగి స్వాధీనంలో ఉన్నటువంటి 33 కుంటల భూమి పాస్ బుక్ లోకి ఎక్కని కారణంగా ఆ భూమిని కబ్జా చేసేందుకు మొరిమేకల వెంకటనారాయణ తప్పుడు ధృపత్రాలతో మండల అధికారులను తప్పుదోవ పట్టించి, ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు. ఇట్టి విషయమై వారిపై కేసు నమోదు అయ్యిందన్నారు. వారి ద్వారా నాకు ప్రాణహాని ఉంది అనుక్షణం భయపడుతున్నామన్నారు. మా దగ్గర ఉన్న వారసత్వ భూపత్రాలను పరిశీలించి, అట్టి భూమిని సర్వే చేయించి, మాకు న్యాయం చేయాలని సిద్ధి శ్రీనివాసరావు జిల్లా అధికారులను వేడుకున్నాడు.

# లోక్‌సభ ఎన్నికలను (మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల వరకు దరఖాస్తు చేసిన వారందరికీ ఎపిక్ కార్డులు అందజేశామని, 35837 ఎపిక్ కార్డులు పంపిణీ కి పోస్టల్ శాఖకు అందజేసినట్లు, 41013 ఎపిక్ కార్డులు ముద్రణకు వెండర్ దగ్గర ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 27 ఎంసిసి టీములు, 141 సెక్టార్ అధికారుల ను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. 50 వేల పైబడి నగదు కు ఆధారాలు వెంట వుండాలన్నారు. పెట్రోల్ బంక్, జ్యూవెల్లరి, షాపింగ్ మాల్ నుండి ప్రతిరోజూ నగదు తరలింపు, బ్యాంక్ డిపాజిట్ వివరాలు, డబ్బు రవాణా చేసే ఏజెంట్ వివరాలు అందజేస్తే, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రైనీ ఐపీఎస్ మౌనిక, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, బిజెపి పార్టీ ప్రతినిధి గంటేల విద్యాసాగర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి రాజేశ్వరి, పాత్రికేయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన "స్వప్నం రాల్చిన అమృతం నాటిక".





**ఖమ్మం కల్చరల్ మార్చి 17 ప్రజా జ్యోతి**
ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి నెల నెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన స్వప్నం రాల్చిన అమృతం నాటిక ప్రేక్షకులను ఆలోచింపజేసింది. చైతన్య కళాభారతి కరీంనగర్ వారు ప్రదర్శించిన ఈ నాటికలో భార్యాభర్తల బంధానికి అనుబంధానికి విలువనిచ్చే మనుషులం కాకుల్లో ఉన్న కనీస జ్ఞానం మనలో లేకపోతే ఎలా అని తెలియజేప్పేది స్వప్నం రాల్చిన అమృతం నాటిక ఇందులోని పాత్రధారులు తమ పాత్రలకు జీవం పోసి ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు ఇందులోని పాత్రలు కృష్ణ ప్రసాద్ స్వప్న సుగుణ వాస్తవ్ పోషించారు. దర్శకత్వం రమేష్ మంచాల వహించారు. నాటికకు ముందు కుమారి మీనా నృత్యాలయం విద్యార్థులను ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. సభకు మోటమర్రి జగన్మోహన్రావు అధ్యక్షత వహించగా కార్యదర్శి ఎ.స్ఎస్ కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతులు శ్రీశైలం విశిష్ట అతిధి మిత్ర గ్రూప్ చైర్మన్ కురవెల్ల ప్రవీణ్ రాజేంద్రకుమార్ బాబు బయన విజేత నాగపత్తిని రవి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరం

**రాజసాయి మందిరం విఎం బంజర**

పెనుబల్లి, మార్చి 17 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజ సాయి మందిరం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చి 22వ తారీకు శుక్రవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఖమ్మం మమతా మెడికల్ కాలేజ్ మరియు సూపర్ స్పెషాలిటీ వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ క్యాంపు నందు అన్ని రకముల కంటి పరీక్షలు జరిపి మందులు ఉచితముగా ఇచ్చి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసిబడును. ఆపరేషన్ చేయించుకోదలచిన పేషెంట్లు గవర్నమెంట్ హాస్పటల్ నందు కరుణాకర్ టెస్ట్ రిపోర్ట్ తో పాటు ఆధార్ కార్డ, ఒక ప్లేటు, గ్లాసు, డిపి షుగర్ ఉన్నవారు రెండు మూడు రోజులు ఖమ్మం హాస్పిటల్ లో ఉండే విధంగా వెంట ఒక మనిషిని తప్పనిసరిగా తెచ్చుకోవాలి అని, వియ్యం బంజర నుండి కంటి ఆపరేషన్ నిమిత్తం బస్సులో ఖమ్మం తీసుకువెళ్లి ఆపరేషన్ అనంతరం బంజరలో దింపే బాధ్యత తమదేనని, 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం ఆరోగ్యకరం అని రాజసాయి మందిరం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి తెలిపారు. పూర్తి వివరాలకు 9866710909, 9963665762 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

